

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 14 నవంబర్ 2025 5 పేజీలు

సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి


## వ్యవసాయ శాఖలో

# సమాచార హక్కు చట్టం నిర్లక్ష్యం

- బోర్డులు లేకపోవడం చట్టవిరుద్ధం
- ఎవరిని సంప్రదించాలి?
- పౌరుల ప్రశ్నలు ఎవరికి?
- కలెక్టర్ అవగాహన సమావేశం ఫలితం లేకుండా పోయిందా?
- చట్టం అమలులో నిర్లక్ష్యం బాధ్యత ఎవరిది?
- పారదర్శక పాలనకు మార్గం చూపిన చట్టం విలువతగ్గుతోందా?
- సమాచారం కోసం తలుపులు తట్టినా స్పందన లేదు

**సూర్య రాజంపేట**

పౌరుల ప్రాథమిక హక్కుల రక్షణకు, ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడానికి 2005లో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం (రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్) రాజంపేట మండలంలో పూర్తిగా విస్మరించబడుతు న్నట్లు తేలింది. ముఖ్యంగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇప్పటికీ సమాచార బోర్డులు లేకపోవడం, అధికారులు RTI చట్టాన్ని తేలిగ్గా తీసుకుం టున్నారనే విమర్శలకు కారణమైంది. 2005లో వచ్చిన సమాచార హక్కు చట్టం 4(1)(ఎ) సెక్షన్ ప్రకారం, ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ పౌర సమాచార అధికారి (పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ప్రథమ అప్పీలేట్ అధికారి వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా బోర్డులు ప్రదర్శించాలి. కానీ రాజంపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈ బోర్డులు ఇప్పటికీ లేకపోవడం ఆశ్చర్యకరమని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ప్రజల డబ్బుతో నడుస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలకు సమాచారం ఇవ్వడంలో ఇంత నిర్లక్ష్యం చూపడం సరికాదు. పౌర సమాచార అధికారి పేరు, ఫోన్ నంబర్ లేని పరిస్థితిలో మనం ఎవరిని సంప్రదించాలి?" అని ప్రశ్నించారు.

2లో





## నగర అభివృద్ధి ప్రణాళికలపై

# కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష

### - ఒక్కో డివిజన్ వారీగా పురోగతిని సమీక్షిస్తూ అధికారులకు దిశానిర్దేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. వివిధ విభాగాల అధికారులతో పాటు క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే వార్డు ఆఫీసర్లతో క్రమం తప్పకుండా సమావేశమవుతూ నగర పురోభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో నగర పాలక సంస్థ పనితీరుపై కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో డివిజన్ వారీగా నెలకొని ఉన్న క్షేత్రస్థాయి పరిస్థితులను, సమస్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగతం చేసుకుంటూ, అభివృద్ధి ప్రణాళికలపై కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఇదివరకటి సమావేశంలో నిర్దేశించిన ప్రగతి పనుల పురోగతిని సమీక్షించారు. ఖాళీ స్థలాల పరిరక్షణ, వన మహోత్సవం, పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఖాళీ స్థలాలను గుర్తించి, వాటి సంరక్షణ కోసం కంచె ఏర్పాటు చేయాలని, ఖాళీ స్థలాలు కబ్జాకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని (మిగతా 2లో)



## కేంద్ర ప్రభుత్వ పథకాలు

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గురువారం కామారెడ్డి పట్టణంలోని అమృత గ్రాండ్ హోటల్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థల వ్యాపార వైవిధ్యీకరణ సామర్థ్య నిర్మాణ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ ఐసిఎంనేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎన్‌సిడిసి సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు , కామన్ సర్వీస్ సెంటర్లు సి ఎస్ సి వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులు ,సహకార (మిగతా 2లో)




# సోయా కొనుగోలు వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు
- రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

2లో

**సూర్య నిజాంసాగర్**



# వ్యవసాయ శాఖలో సమాచార హక్కు చట్టం నిర్లక్ష్యం

**సూర్య రాజంపేట**

**- అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు**

ఇంతకుముందు కలెక్టర్ కార్యాలయంలో ఇటీవలే నిర్వహించిన సమాచార హక్కు చట్ట అవగాహన కార్యక్రమంలో రాజంపేట మండల అధికారులు పాల్గొన్నారు. కానీ ఆ అవగాహన కార్యక్రమం తర్వాత కూడా మార్పు కనిపించకపోవడం ప్రజల్లో ఆగ్రహం కలిగిస్తోంది. ఆ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్పష్టంగా సూచించినట్లు "ప్రతి శాఖ కార్యాలయం తమ PIO వివరాలు, అప్పీలేట్ అధికారి వివరాలు బోర్డులపై ప్రదర్శించాలి. ఇది చట్టబద్ధ బాధ్యత."అయితే వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడం బాధాకరమని పౌరహక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి.

**- ప్రజలకు RTI చట్టం ఎందుకు అవసరం**

సమాచార హక్కు చట్టం ద్వారా ఏ పౌరుడైనా ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై, నిధుల వినియోగం, నియామకాలు, అభివృద్ధి పనుల వివరాలు వంటి సమాచారాన్ని కోరే హక్కు కలిగి ఉంటారు. 30 రోజుల్లోగా ఆ సమాచారాన్ని ఇవ్వడం అధికారులు చట్టబద్ధ బాధ్యత. ఇవ్వకపోతే జరిమానాలు కూడా విధించవచ్చు. RTI చట్టం పౌరులకు పారదర్శక పాలనకు మార్గం చూపింది. అయితే చట్టాన్ని అమలు చేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో ఈ చట్టం ప్రభావం తగ్గిపోతుంది." రాజంపేట మండలంలో రైతులు వ్యవసాయ సబ్సిడీలు, విత్తనాలు, ఎరువుల పంపిణీ, పంటనష్టం పరిహారం వంటి అంశాలపై తరచూ సమాచారం కోరుతున్నా, సరైన సమాధానాలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఒక రైతు చెప్పినట్లు ు మేము ఎప్పుడైనా సమాచారం కోరితే, 'కలెక్టరేట్‌కి వెళ్లండి' అని అంటారు. RTI ద్వారా కూడా స్పష్టత లేకపోవడం వల్ల మాకు న్యాయం దక్కడం లేదు."

**- అవగాహన లేక నిర్లక్ష్యమా?**

ప్రజలు అంటున్నారు ు అధికారులు చట్టంపై సరైన అవగాహన లేకపోవడం లేదా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. మండలంలోని సామాజిక అభిప్రాయపడ్డారు "ప్రతి సంవత్సరం అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నా, వాటి ప్రభావం నేలమట్టమవుతోంది. పర్యవేక్షణ లేకుండా చట్టం అమలు జరగదు. RTIచట్టం అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా స్థాయిలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి, ప్రతి శాఖలో సమాచార బోర్డుల ప్రదర్శనను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. రాజంపేట వ్యవసాయ శాఖలో ఒక సాధారణ బోర్డు కూడా లేకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడం లాంటిదే. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి."

**- సమాధానం ఇవ్వని అధికారులు**

ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించగా, వారు స్పందించకుండా మౌనం వహించారు. "బోర్డు తొందరలో ఏర్పాటు చేస్తాం" అనే సమాధానమే లభించింది. అయితే ఈ సమాధానం కూడా అనేక ప్రశ్నలను లేవనెత్తింది. ప్రజలు ఇప్పుడు జిల్లా కలెక్టర్‌పై చూపులు సారిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి ప్రత్యేక పరిశీలన బృందం పంపించి, అన్ని మండలాల్లో %=×% చట్టం అమలు పరిస్థితిని సమీక్షించాలని కోరుతున్నారు.

# నగర అభివృద్ధి ప్రణాళికలపై కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష

*(మొదటి పేజీ తరువాయి)*

సూచించారు. పచ్చదనాన్ని పెంపొందించేలా ఖాళీ స్థలాల్లో విరివిరిగా మొక్కలు నాటించాలని అన్నారు. మీడియన్, అవెన్యూ ప్లాంటేషన్ల నిర్వహణ సమర్థవంతంగా జరగాలని, ప్రతి మొక్క సంరక్షించబడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ప్రతి రోజు చెత్త సేకరణ ఆటో ట్రాలీలు ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. అవకాశం ఉన్న చోట డ్రైనేజీలను శు భ్రపరచేందుకు జె.సీ.బీలను వినియోగించాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యేలా, అన్ని డివిజన్లలో శానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి నివాస ప్రాంతంలో పచ్చదనం, పరిశుభ్రత ఉట్టిపడేలా చొరవ చూపాలని అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చొరవ చూపాలని అన్నారు. అర్హులైన కొత్త లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఇప్పటికే మంజూరీలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. అవసరమైన వారికి మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు ఇప్పించాలన్నారు. తదుపరి సమీక్ష నాటికి స్పష్టమైన ప్రగతి కనిపించాలన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఈ.ఈ నివర్తి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, వివిధ విభాగాల అధికారులు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోవందేళ్ళ ముగింపు ఉత్సవాలు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి దశరథ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలు కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిసు _న్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి దశరథ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా. భారత కమ్యూనిస్టు పార్టీ. సీపీఐ. కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ మాట్లాడుతూ. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు ముగింపు ఉత్సవాలు ఈనెల 15వ తేదీ నుండి ఉదయం 11 గంటలకు బాసర నుండి ప్రారంభమై. నిజామాబాద్ మీదుగా కామారెడ్డి కేంద్రానికి 15వ తేదీ 5 గంటల 30 నిమిషములకు కొత్త బస్టాండ్ వద్ద బహిరంగ సభ ఉంటుందని ఆయన అన్నారు. భారతదేశం గడ్డపైన సిపిఐ వందేళ్లు ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సిపిఐ. జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పశ్య పద్మ గారు. కామ్రేడ్ ఎస్ డి. వలివుల్లా ఖాద్రి. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు కామ్రేడ్ నరేంద్ర ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి మరియు కళాబృందం పాల్గొంటుందని ఆయన అన్నారు అదేవిధంగా సిపిఐ గ్రామ మండల జిల్లా స్థాయి కార్యకర్తలు పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను పాల్గొనాలని అట్లాగే డిసెంబర్ లో 25న ఖమ్మంలో లక్షలాదిమందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారన్నారు మరియు 40 దేశాల కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరవుతారని ప్రెస్ మిత్రులకు తెలియజేయడం జరిగింది కావున 15వ తేదీన ప్రెస్ మిత్రులు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు మేధావులు విద్యార్థి సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని విప్లవ అభినందనలతో తెలియజేస్తున్నా.

## పేద విద్యార్థులకు అండగా కోనేరు శశాంక్

**- మండలంలో పదవ తరగతి విద్యార్థుల పరీక్షా ఫీజు చెల్లింపు...**

**సూర్య బోధన్**



కోటగిరి మండలంలో పిఎం శ్రీ హై స్కూల్ కోటగిరిలో కోనేరు శశాంక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులందరికీ ఎగ్జామ్ ఫీ నీ కోనేరు శశాంక్ (ఎన్ఆర్ఐ) మొత్తం 197 విద్యార్థులకు సంబంధించిన 29965 ఎంఈఓ శ్రీనివాస్ సార్‌కి అందించడం జరిగింది. అదేవిధంగా పరీక్ష సమయంలో మండలంలో గల 10వ తరగతి విద్యార్థులందరికీ ఎగ్జామ్ ప్యాడ్‌లను కూడా అందజేస్తామని తెలిపారు. పేద విద్యార్థుల చదువు కోసం ఎప్పుడు కృషి చేయడానికి వెనకాడమని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఇంతకుముందు కూడా కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాలలో ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు 800 బ్యాగులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వేముల నవీన్, బిజెపి సీనియర్ నాయకులు పుల్లల మోహన్ రావు, నాగెల్లి శ్రీనివాస్, వడ్ల శ్యామ్ విలాస్, ఎడ్డెడి రాజు, మామిడి సాయిలు, రుద్రూర్ మండల ప్రెసిడెంట్ ఆలపాటి హరికృష్ణ పాల్గొన్నారు.

## చోదకుడికి రూ. 10వేల జరిమానా.

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ కులాస్ పూర్ గ్రామానికి చెందిన నరేంద్ర మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడగా ఆయనను నిజామాబాదు స్పెషల్ జ్యూడిసియల్ సెకండ్ క్లాస్ న్యాయమూర్తి ఎదుట హాజరు పరుచగా రూ. 10వేల జరిమానా విధించినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. నూతన మోటారు వెహికల్ చట్టం ప్రకారం మద్యం తాగి వహనం నడిపితే మొదటి సారి రూ. 10వేలు, రెండో సారి రూ. 15వేలు, లేదంటే ఆరునెలల జైలు రెండు విధించవచ్చని పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*(మొదటి పేజీ తరువాయి)*

సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత షేర్ క్యాపిటల్ మరియు మేనేజ్‌మెంట్ ఖర్చుల నిధులను సమర్థంగా వినియోగించుకుని ఎఫ్ పి ఓల అభివృద్ధికి కృషి చేయాలని ఎఫ్ పి ఓపిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐసిఎండైరెక్టర్ గణేశన్ , ఎన్‌సిడిసి రీజినల్ డైరెక్టర్ సర్దార్ , కామారెడ్డి జిల్లా సహకార అధికారి, అలాగే ఐసిఎంఎన్‌సిడిసి అధికారులు, ఎంపిక చేయ బడిన పిఎసిఎస్ సంస్థల అధ్యక్షులు, డైరెక్టర్లు ఎఫ్ పి ఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు వేగవంతం చేయాలి

**సూర్య నిజాంసాగర్**

సోయా కొనుగోలు కేంద్రాల్లో సోయా కొనుగోలు వేగవంతం చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. గురువారం బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నాఫెడ్, మార్క్‌ఫెడ్ అధికారులతో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు సోయాను తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా సోయా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. బిచ్కుంద మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే అధికారులతో కలిసి సోయా ధాన్యాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఆయన రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ డిఎంహెచ్వో గా విద్యారాణ్ వల్కర్ బాధ్యతల స్వీకరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నూతన ఇంచార్జి డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ (డిఎంహెచ్వో )గా డా. ఎం. విద్యా రాణ్ వల్కర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో జిల్లాలో ఆరోగ్య సేవల మెరుగుదల, వైద్య సిబ్బంది సమన్వయం, మాతా–శిశు ఆరోగ్య కార్యక్రమాల అమలు తదితర అంశాలపై చర్చించారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని డాక్టర్ విద్యా తెలిపారు.

## చికిత్సకు ఆర్థిక సాయం

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీ 13వ వార్డు వాసి మొహమ్మద్ జాఫర్ ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా చేయించుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు లు ప్రత్యేక శ్రద్ధతో ముఖ్య మంత్రి సహాయనిధి నుండి రూ.75,000 మరియు ఆరోగ్యశ్రీ ద్వారా రూ.60,000, మొత్తం రూ.1,35,000 ఆర్థిక సాయం మంజూరు చేయడం జరిగింది. ఈ సాయాన్ని యువ నాయకుడు శ్రీ మొహమ్మద్ గౌస్ లబ్ధిదారుడు మొహమ్మద్ జాఫర్ నివాసానికి స్వయంగా వెళ్లి గురువారం అందజేశారు. తక్షణమే ఆర్థిక సాయం మంజూరు చేయించడంలో సహక రించిన పోచారం శ్రీనివాసరెడ్డి కి,కాసుల బాలరాజు కి మొహమ్మద్ జాఫర్, మొహమ్మ ద్ గౌస్ కృతజ్ఞతలు తెలిపారు.

## వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు చేపట్టాలి

**సూర్య రెంజల్**



వీధి కుక్కల బెడద నివారణకు కొరకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం రెంజల్ మండలంలోని నీలా గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి సాయిలు కు గ్రామస్తులందరూ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో కుక్కల బెడత ఎక్కువ కావడంతో గత 15 రోజుల క్రిందట కుక్కల దాడిలో హనుమాన్ కు చెందిన 5 గొర్రెల మృతి చెందాయని, అలాగే రెండు మూడు రోజుల నుండి ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడులు చేయటం జరుగుతుందన్నారు. కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ ఎవరిని పడితే వారిని గాయాల పాలు చేయడం జరుగుతుందని, కుక్కల బెడద ల నివారణ కొరకు ఉన్నత అధికారులతో కలిసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోసుల సాయినాథ్, ఆజం, బందారి బాలు, వెంకటేష్, ఫయాజ్, రమేష్, శ్రీనివాస్, అశోక్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గురువారం ఐ డి ఓ సి హాల్లో మహిళాభివృద్ధి శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ పనితీరును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు .జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అంగన్వాడి కేంద్రాల పనితీరు, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, ఆరోగ్య పరీక్షలు, సామ్ మామ్ లేని అంగన్వాడి కేంద్రాల పరిస్థితులపై కలెక్టర్ అధికారులు నుండి వివరాలు తెలుసుకున్నారు.అంగన్వాడి కేంద్రాలలో ఇంకా పూర్తికాని త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వసతులు వంటి మౌలిక సదుపాయాలపై లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ప్రశ్నించి, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాలను తక్షణమే పూర్తిచేయాలని సూచించారు.గత మూడు నెలలుగా జిల్లాలోని సిడిపిఓలు మరియు సూపర్వైజర్ల తనిఖీల సంఖ్య తక్కువగా ఉన్న వారిపై వివరణ కోరారు. ప్రభుత్వ వృద్ధాశ్రమం ప్రారంభోత్సవం సంబంధిత ఏర్పాట్లను, దానికి వెళ్లే దారి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిపిఎస్ ఐసిపిఎస్ అధికారులు చేపడుతున్న రిస్క్ ఆపరేషన్లు, 1098 సేవల పనితీరును, సఖి కేంద్రం కార్యకలాపాలను సమీక్షించారు. సఖి కేంద్రం సిబ్బంది పనితీరుపై సమగ్ర సమీక్ష చేపట్టి, మరింత మెరుగుపర చాలని సూచించారు. అలాగే పోషణ ట్రాకర్ లోని ఎఫ్ ఆర్ ఎస్ అపార్ ఎఫ్ ఆర్ ఎస్ వంటి మంచి అంశాలపై సమీక్ష జరిపి, వాటిని సమర్థవంతంగా అమలు చేయాలని సూచిం చారు. అంగన్వాడి చిన్నారులకు ఆధార్ నమోదు కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఈడీఎం ఈడీఎంను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశం లో సంబంధిత అధికారులు, dwo, సీడీపీఓ, సోపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలికపై అత్యాచారం

## - ఫోక్సో కేసు నమోదు

**సూర్య, నాగిరెడ్డిపేట్,**

నాగిరెడ్డి పేట్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన వివాహిత వ్యక్తి అత్యాచారం చేశాడని, దీంతో వివాహిత వ్యక్తిపై గురువారం ఫోక్సో కేసు నమోదు చేసినట్టు నాగిరెడ్డి పేట్ ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాలిలావున్నాయి. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను నాలుగు నెలల క్రితం మాయమాటలు చెప్పి ఆమెను లోబరుచుకొని ఆమెపై పలుమార్లు అత్యాచారం జరిపినట్టు ఎస్సై తెలిపారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెబితే చంపేస్తానని బాలికను బెదిరించినట్టు ఆయన తెలిపారు. దీంతో బాధిత బాలిక ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలుపలేదన్నారు. ఇటీవల బాలిక అనారోగ్యానికి గురై వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు బాలికను చికిత్స కోసం మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి నట్టు,అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు బాలిక మూడు నెలల గర్భం దాల్చినట్టు వైద్యులు తెలిపారని ఎస్సై తెలిపారు. దీంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసినట్టు, బాలికను సఖి కేంద్రానికి తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

# బీసీలు ఐక్యంగా పోరాటాలు చేయాలి

**సూర్య- బిక్కనూర్**



బీసీలు కులాలకతీతంగా ఐకమత్యంగా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని, బీసీ జేఏసీ నాయకులు చెప్పారు. గురువారం మండలంలోని రామేశ్వర్ పల్లిలో బిసి ఆక్రోశ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ బీసీ సంఘ ప్రతినిధి పెరుక నరేష్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించే బిసి ఆక్రోశ సభను విజయవంతం చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు వినోద్ గౌడ్, కుడికాల శ్రీనివాస్, రవి తదితరులు ఉన్నారు.

# ఉచితంగా వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**సూర్య రెంజల్**



నిరుపేదలైన వృద్ధులకు చలికాలంలో రక్షణ కొరకు ఉచితంగా దుప్పట్లను అందించినట్లు తిరుపతి హన్మండ్లు తెలిపారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలోని దొడ్డి మైసమ్మ వద్ద సుమారు 200 మంది వృద్ధులకు ఉచితంగా స్వచ్ఛందంగా దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చలికాలంలో చలి తీవ్రత ఎక్కువ కావడంతో నిరుపేదలైన వృద్ధులకు రక్షణగా ఉండేందుకై ఉచితంగా దుప్పట్లను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లోలపు సురేష్, అమ్రాది శేఖర్,హన్మండ్లు, ఎల్లప్ప, శంకర్, శేఖర్, రాము, వృద్ధులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో ఊపందుకున్న

# అమృత్ 2.0 అభివృద్ధి పనులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో 2వ వార్డులో బహుదినాలుగా నిలిచిపోయిన అమృత్ 2.0 పనులు వేగంగా మళ్లీ ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో నిధులు సమకూర్చడంతో సీసీ రోడ్లు, డ్రెయిన్ పనులు ఇప్పటికే సాగుతుండగా, అమృత్ 2.0 పనులు ఆలస్యమవడం వల్ల కాలనీ అభివృద్ధి ఆగిపోయింది. ఈ అంశాన్ని మాజీ వార్డ్ సభ్యుడు విద్యాసాగర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిబాబా ఇటీవల ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్, అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చించి తక్షణమే పనులు ప్రారంభించాలనీ, లేదంటే సీఎం దృష్టికి విషయాన్ని తీసుకెళ్తానని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఆదేశాలపై గురువారం ఉదయం మాజీ వార్డ్ సభ్యుడు విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు పాషా, ఇంతియాజ్, మధు, కాలనీ ప్రజల సమక్షంలో కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఎమ్మెల్యే చొరవతోనే అభివృద్ధి మళ్లీ మొదలైంది అని అభిప్రాయపడ్డారు.

## బాలల దినోత్సవం సందర్భంగా

# వ్యాసరచన పోటీలు నిర్వహణ

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన మరియు చెస్ పోటీలను నిర్వహించారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నవంబర్ 14 బాలల దినోత్సవం గా జరుపుకుంటామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతలే రమేష్ తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతిగా పూజ రెండవ బహుమతిగా అభయ్ సింగ్ కు ఎంఈఓ వెంకన్న చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు గాలయ్య, సంతోష్, రషీద్, ఉపాధ్యాయులు క్యాకయ్య ,సంజీవ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీసీ అక్రోష సభను విజయవంతం చేయండి

**సూర్య కామారెడ్డి టౌన్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా కాలం నుండి బీసీలకు అన్యాయం చేస్తున్న విషయం అందరికీ తెలుసు అయినా మనము స్పందించడం లేదు రాష్ట్రంలో రెండు కోట్ల నలభై లక్షలు బీసీ జనాభా ఉన్నమనకు కేవలము 29% రిజర్వేషన్లు మాత్రమే కల్పిస్తున్నారు కుల పరంగా మేమెంతో మాకంత అనే విధానంతో ముందుకు వెళ్దాం రాష్ట్ర ప్రభుత్వం డిక్లేర్ చేసిన 42% రిజర్వేషన్లు అమలు చేయడానికి మనమంతా ఉద్యమం చేయవలసిన అవసరం ఉన్నది కావున కామారెడ్డి పట్టణంలో తేదీ 15.11.2025 శనివారము ఉదయము 12 గంటలకు సత్య ఫంక్షన్ హాల్ నందు బి.సి సంఘాల అక్రోష సభ ఏర్పాటు చేయడమైనది కావున బి.సి మేధావులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు కోరారు.

# బీసీల ధర్మ పోరాట దీక్ష

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి పట్టణంలో గురువారం రోజున బీసీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో బీసీ ధర్మ పోరాట దీక్ష నిజాం సార్ చౌరస్తా పోలీస్ కిష్టయ్య ప్రాంగణంలో చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి లోని బీసీ నాయకులు అంతా ఏకమై ఒక తాటిపై చట్టసభల్లో బీసీల 42 శాతం హక్కుకై ధర్మపోరాట దీక్ష చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో పండ్ల రాజు గుడుగుల శ్రీనివాస్, సబ్బని కృష్ణ హరి, భాజ లలిత పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ క్రీడలకు సుదర్శన్ రెడ్డి

**సూర్య- నవీపేట్**



మండల స్థాయి 69వ ఎస్జిఎఫ్ క్రీడాల ప్రారంభోత్సవానికి ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరుకానున్నారని పిఆర్టి యు నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మండలంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాళేశ్వర్ గ్రామంలో ఈనెల 20, 21, 22 తేదీలలో జరగనున్న 69వ ఎస్ జి ఎఫ్ క్రీడాలు 20వ తేదీన ప్రారంభం కానున్నాయని ఈ యొక్క క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా ఎన్నికై మొదటిసారి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎస్ జి ఎఫ్ క్రీడాలకు రావాలని ఆహ్వానించామని అందుకు ఆయన మా ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవానికి రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్, పిఆర్టియు మండల అధ్యక్షులు పెద్దోళ్ల భూమయ్య, నాళేశ్వర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీదీప్, రవీందర్ రెడ్డి, జీడి రమేష్ పాల్గొన్నారు

# ఇంద్రరమ్మ గ్రుహ నిర్మాణాలను పరిశీలించినఎంపీడీవో తహేరబేగం...!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని అజామాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో తహేరా బేగం, ఎంపీఓ ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఇళ్లు మంజూరు అయినా ఇంకా నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యేకంగా సందర్శించి, వారికి చైతన్యం కలిగించారు. ఇల్లు నిర్మాణం ప్రారంభించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందిస్తోందని, అందువల్ల అర్హులైన ప్రతి కుటుంబం తమ స్వంత గృహాన్ని సాకారం చేసుకునే దిశగా వెంటనే ముందుకు రావాలని సూచించారు. ఎంపీడీవో తహేరా బేగం మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం పేదల గృహస్వప్నాలను నిజం చేసే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందరూ నిర్మాణ పనులు వేగంగా ప్రారంభించి నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి అన్నారు. అనంతరం ఎంపీఓ ప్రకాష్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో గ్రామస్థులు, అధికారులు కలిసికట్టుగా కృషి చేస్తే త్వరలోనే అజామాబాద్ సంపూర్ణ గృహ గ్రామంగా మారుతుంది అని తెలిపారు. ఈ పరిశీలనలో గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొని లబ్ధిదారులలో కొత్త ఉత్సాహం నింపారు.

# మానసిక సమస్యలపై...మరకద్రవ్యాలు నిరోధానికి విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానసిక సమస్యలపై, మాదక ద్రవాల వినియోగ ప్రభావంపై గురువారం వైద్య ఆరోగ్య,ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగా కిషన్ తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ మాట్లాడుతూ.. ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం బేధాలను, చికిత్స విధానాలను తెలియజేస్తూ విద్యార్థులకు టీనేజ్ వయస్సులో వచ్చే అవరోధాలను కూలంకుశంగా వివరించారు. ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు తమ చదువును కొనసాగించి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచంలో ఎక్కువమంది టీనేజీ యువత రోడ్డు ప్రమాదాలతో మరణిస్తూ మొదటి స్థానంలో ఉండగా, డిప్రెషన్ బారిన పడి ఒంటరితనానికి



లోనై ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలతో మరణిస్తున్నారని తెలిపారు. మానసిక సమస్యలను ఎదుర్కోలేక చాలామంది యువత ముఖ్యంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు మొబైల్ వినియోగానికి, నిద్రలేమికి గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులకు గాని వారి కుటుంబ సభ్యులకు గానీ మానసిక సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో మానసిక వైద్యులను సంప్రదించాలని లేనియెడల టెలి మానస్ ఉచిత టోల్ ఫ్రీ 14416 ను సంప్రదించాలని సూచించారు. ఎక్సైజ్ SI విక్రమ్ మాట్లాడుతూ.. టీనేజీలో విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటు పడుతున్నారని, అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కామారెడ్డి చుట్టుపక్కల గ్రామాల్లో సైతం డ్రగ్స్ బారినపడి చాలా మంది యువత మానసిక సమస్యలకు గురయ్యారని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు విషయాలు తెలిసినా, డ్రగ్స్ సమస్యల నుండి దూరం కావడానికి చికిత్స తీసుకోవాలన్న సమాచారాన్ని 14446 కు తెలియజేయాలని వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల నిరోధానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాకిషన్, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీశైలం, నవీన్, శ్రీనివాస్, రమేష్, పోలీసు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారుడి సన్మాన సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రెంజల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా క్యాబినెట్ హెూదాలో మొట్ట మొదటిసారిగా నిజామాబాద్ జిల్లాకు విచ్చేస్తున్నటువంటి బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి స్వాగతం మరియు సన్మాన సభకు రెంజల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. గురువారం నిజామాబాద్ నుండి పాత కలెక్టరేట్ గ్రౌండ్లో సన్మాన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో రెంజల్ మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లి ప్రభుత్వ సలహాదారుడు, ఎమ్మెల్యే, మాజీ మంత్రికి పొద్దుటూరు సుదర్శన్ రెడ్డికి ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ మండల,జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతులు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని, ఐకెపి ఎపిఎం సాయిలు అవగాహన కల్పించారు. కొందరు లబ్ధిదారులు ఇప్పటివరకు నిర్మాణ పనులు మొదలు పెట్టకపోవడంతో వారిని గుర్తించి నిర్మాణ పనులు మొదలు పెట్టాలని,ఇండ్ల నిర్మాణానికి మహిళా సమైక్య ద్వారా రుణాలను అందిస్తున్నామని, ఇండ్ల నిర్మాణానికి అవసరమయ్యే ఇసుక కొరత లేకుండా చూస్తున్నామని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు లబ్ధిదారులు ఉన్నారు.

# డీజీపీ గారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న కామారెడ్డి జిల్లా పీఆర్వో

**- అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర,**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



హైదరాబాద్‌లోని పేట్లబుర్జ్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధిసెంటర్‌లో మూడు రోజులపాటు జరిగిన పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ పిఆర్వో శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో డీజీపీ శివదర్ రెడ్డి, శిబిరంలో ప్రతిభ కనబర్చిన పీఆర్వోలను అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (PRO) జి. రాములు అద్భుత ప్రతిభ కనబరచి, తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.ఈ నేపథ్యంలో గురువారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, పీఆర్వో రాములు ని అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ – “పీఆర్వోలు ప్రజలతో పోలీసులను కలిపే వంతెనలుగా ఉండాలి. ప్రతి సంఘటనలో పోలీసు శాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేరవేయడం మీ ప్రధాన బాధ్యత. మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలి. సమాచారం స్పష్టంగా, సమయానికి అందించడం ద్వారా పోలీసు శాఖ ప్రతిష్ట మరింత బలపడుతుంది. ఈ సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ అత్యంత కీలకం” అని పేర్కొన్నారు. ఎస్పీప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పీఆర్వో జి. రాములు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా సేవలో కమ్యూనికేషన్ వ్యవస్థ అభివృద్ధిలో వినియోగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఇతర అధికారులు పోలీసులు తదితరులు ఉన్నారు.

# పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ శుభకార్యాల్లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. మోపాల్ మండలంలోని బోర్గం భూమా రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో, మాజీ సర్పంచ్ అంతిరెడ్డి మోహన్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన భూపతిరెడ్డి , నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. అలాగే అంకాపూర్ సప్తగిరి కళ్యాణ మండపంలో జరిగిన జైడి (అర్గుల్) చిన్నా రెడ్డి, జక్రాన్పల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షుల పుత్రిక వివాహ వేడుకకు హాజరై, వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. తదుపరి పెర్కిట్ శ్రావణ్ కన్వెన్షన్ హాల్‌లో చింతలపల్లి గంగా రెడ్డి జక్రాన్పల్లి పుత్రుడి వివాహానికి హాజరై, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా ధర్పల్లి మున్నూరు కాపు కళ్యాణ మండపంలో, బైరెడ్డి సంతోష్ రెడ్డి (అన్సాన్పల్లి) మేనకోడలి వివాహ వేడుకలో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించి సుఖసంతోషాల జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో పాటు పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, యూత్ నాయకులు ఉమ్మజి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సన్మానం

**సూర్య బోధన్**



సాలూర మండలం నుండి పలు గ్రామాల నుంచి ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళుతున్నారు. బోధన్ మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డికి ఘనంగా సన్మానం చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నిజామాబాద్ జిల్లాకు మొట్టమొదటిసారిగా వస్తున్న సందర్భంగా, నిజామాబాద్‌లోని పాత కలెక్టరేట్ మైదానంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు ఈ సభకు బయలుదేరారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గురువారం పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మహమ్మద్ నగర్ మండలంలోని మగ్దూంపూర్ మాజీ సర్పంచ్ సవాయి సింగ్ కుమారుడు మహమ్మద్ నగర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రాథోడ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. జుక్కల్ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలు, శుభకార్యాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రాం రెడ్డి, జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్, నిజాంసాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు రాము రాథోడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య బోధన్**

బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపించిన ఖాజాపూర్ గ్రామానికి చెందిన చింతం సాయిలు బోధన్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరు పరచగా 2000 రూపాయల జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించారు.

# అతివేగంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు

**సూర్య బాన్సువాడ రూరల్.**

పేదల గృహ కల సాకారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లు అభివృద్ధి కార్యక్రమం బాన్సువాడ లో శరవేగంగా కొనసాగుతోంది.రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రత్యేక శ్రద్ధతో ఇళ్ల నిర్మాణ పనులువేగవంతంగా సాగుతున్నాయి.ప్రస్తుతం పనులు బేస్‌మెంట్ దశ వరకు పూర్తయ్యా యి,త్వరలో తదుపరి దశలు ప్రారంభం కానున్నాయి.ఈ పనులను బాన్సువాడ మున్సిపల్ సిబ్బంది,వార్డు ఆఫీసర్ బాలరాజు,మణికంఠ పర్యవేక్షణలో,టీచర్స్ కాలనీ 13వ వార్డు యువ నాయకుడు మొహమ్మద్ గౌస్ సమన్వయంతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.ప్రజలకు గృహ సాధ్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య పేద ప్రజల్లో ఆనందాన్ని కలిగిస్తోంది.

# వరి ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో త్వరగా జమ చేయాలి

**- ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ఆరా -ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి లోటు రాకుండా చూడాలి**

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య,లింగంపేట్**

ట్యాబ్ ఎంట్రీలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ వరి ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో త్వరగా జమ చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు. ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని ఎల్లారం గ్రామాన్ని సందర్శించి వరి కొనుగోలు కేంద్రాన్ని, ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు గోన సంచుల్లో నింపి ప్యాక్ చేస్తున్న తీరును దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ వరి ధాన్యాన్ని సంచుల్లో నింపి త్వరగా లోడ్ చేయాలని వారికి సూచిస్తూ మీరు ఎక్కడి నుంచి వచ్చారని వారిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన లక్ష్మి భర్త రాజయ్య ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం డబ్బులు పడుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకుని ప్రభుత్వం ఇచ్చే ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినిగం చేసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణాలను వేగవంతం చేస్తూ ప్రభుత్వం గృహరహిత పేదల సంక్షేమార్థం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను కాపాడుతూ నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని వారికి తెలిపారు. అధికారులు,ఇంజనీర్లు లబ్ధిదారులను సమన్వయం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని తెలుసుకొని నిర్మాణానికి అవసరమైన సిమెంట్,ఇసుక,లబ్ధిదారులకు లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో ఇంకా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి మార్కొట్ ఇచ్చి పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టే ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాలకు కచ్చితంగా రావాలని ఇందిరమ్మ లబ్ధిదారులు



కలెక్టర్ కు ఆహ్వానించడంతో గృహప్రవేశాలకు కచ్చితంగా వస్తానని లబ్ధిదారులకు కలెక్టర్ మాట ఇచ్చారు. వీరి వెంట ఆర్డీవో పార్థ సింహారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, హౌసింగ్ డిఈ సుభాష్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో నరేష్,ఎంపిఓ మలహరి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, హౌసింగ్ ఏఈ సృజన్ కుమార్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రజినీకాంత్,ఇరిగేషన్ ఏఈ సతీష్,పంచాయతీ కార్యదర్శి,యాసుబ్, గ్రామ పాలన అధికారి కొమ్ము భవాని, రైతులు,ఇందిరమ్మ లబ్ధిదారులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పరిష్కరించాలి

**సూర్య- బిక్కనూర్**

మండలంలో అన్ని గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అదనపు కలెక్టర్ విక్టర్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సమస్యలను సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత, ఆర్ఐ బాలయ్య సిబ్బంది ఉన్నారు

## మార్కెట్ యార్డ్ ను సందర్శించిన అదనపు కలెక్టర్

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యాడ్ ను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ గురువారం సందర్శించారు. మార్కెట్ యార్డు ఆవరణలో నూతనంగా నిర్మించనున్నా షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు. 8 వ్యాపార సముదాయాలను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు మార్కెట్ కమిటీ సిబ్బంది సూచించారు. నీటి వసతి కోసం మరో బోరు వేయాలని అదనపు కలెక్టర్ కు వివరించారు. అనంతరం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య, ఎమ్మార్వో సునీతా దేవి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, సొసైటీ సీఈవో,

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ మండలంలోని బిజ్జల్వాడి, మైబాపూర్, గ్రామాల్లో అభివృద్ధి పనులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శంకుస్థాపనలు చేసి పనులను బుధవారం ప్రారంభించారు. జుక్కల్ మండలంలోని మైభాపుర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను, బిజ్జల్వాడి గ్రామంలో రూ.29 లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి సంబంధించిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించిన పనులను వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ, త్రాగునీరు వంటి మొదలగు మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు విద్యా, వైద్య వ్యవస్థలను మెరుగుపరుస్తానని పేర్కొన్నారు. గత పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన హన్మంత్ షిండే నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. అనం తరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ మండలానికి సంబం ధించిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువు కూతురు వివాహానికి హాజరైన పూర్వ విద్యార్థులు

**సూర్య మోర్తాడ్**

గురువంటే ఎనలేని అభిమానం వున్న పూర్వ విద్యార్థులందరు కలిసి గురువు కూతురు వివాహానికి హాజరై తమ ప్రేమను చాటుకున్నారు. దాదాపు 21 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులందరు హాజరై నూతన వదూవరులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. మోర్తాడ్ మండల కేంద్రం లోని చతురస్ర ( పూర్వ శ్రీ వివేకానంద విద్యాలయం) పాఠశాల కరెస్పాండంట్ శిరశినహల్ నంబుల గిరి కూతురు శ్రీహిత వివాహం భరత్ తో గురువారం మోర్తాడ్ లోని జి జి ఆర్ ఫంక్షన్ హల్ లో జరిగింది. దాదాపు 21 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులు అందరు హాజరై అపూర్వ కలయికతో ఆనందం పంచుకున్నారు. ఆశీర్వదించిన ఎమ్మెల్యే, నాయకులు ఇదిలా వుండగా శ్రీహిత, భరత్ దంపతులను స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సహకార సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ రెడ్డి తో పాటు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు నూతన దంపతులకు ఆశీస్సులు అందచేశారు.



## రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

**- రైతుల నుండి తరుగు పేరుతో కొట్టేసిన ధాన్యం మొత్తాన్ని రికవరీ చేయాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడారు. జిల్లాలో రైస్ మిల్లర్లు దోపిడీని అరికట్టాలని దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లలో కొందరు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు సెంటర్లనుండి అదనంగా కొందరు రైస్ మిల్లు యజమానులు 5 నుండి 8 కిలోల వరకు రైతులు నుండి తరుగు పేరుతో రైస్ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని సెంటర్ నిర్వాహకులకు సైతం రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నార న్నారు. అలాంటి రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లులపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గన్ని సంచులు ఇవ్వకుండా రైతులను నష్టపరుస్తున్నారని గన్ని సంచుల ఇవ్వకుండా కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారని ఇలాంటి రైస్ మిల్లర్లు వారి నుండి రికవరీ చేయాలని తేమ శాతంతో నిమిత్తం లేకుండా కొనుగోలు వేగవంతం%జ% చేయాలన్నారు. బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు బోనస్ డబ్బులు బోనస్ డబ్బులు ఇంకా జమ చేయలేదని వెంటనే వాటిని జమ చేయాలని డిమాండ్ చేశారు రైస్ మిల్లర్ల దోపిడి పై త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ప్రోత్సహించిన ఎంపీడీవో..

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని బస్వన్నపల్లి గ్రామాన్ని గురువారం ఎంపీడీవో బాలకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులతో ముఖాముఖీగా మాట్లాడి, గృహ నిర్మాణాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ హౌసింగ్, పారిశుధ్యం, నర్సరీలు, డెమో అథెంటికేషన్, %ఐూ=%, పన్ను వసూళ్లు, కార్మిక సమీకరణ అంశాలపై పంచాయతీ కార్యదర్శులు, %జు+ూ% సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రతి పథకం సకాలంలో అమలు కావడానికి అధికారులు కృషి చేయాలని ఎంపీడీవో సూచించారు.



## రెండవ విడత ఇండ్లకు ముగ్గు

**సూర్య మాక్లూర్**



మండలంలోని వల్లాభపూర్ గ్రామంలో రెండవ విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ నాయకులు గురువారం ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఆర్మూర్ నియోజక వర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దయాకర్ రావు, గంగాధర్, సుధాకర్,మోహన్,గ్రామ కార్యదర్శి సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో కోతుల నివారణకు ఫెన్సింగ్ ఏర్పాటు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో కోతుల బెడద నివారణకు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు గురువారం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి మాట్లాడుతూ ఆలయంలో కోతుల వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,భక్తులకు కోతులతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నివారణ చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి పద్మ శ్రీధర్, ఆలయ కమిటీ డైరెక్టర్ నీల ఆంజనేయులు, అర్చకులు రాజు పంతులు సిబ్బంది ఉన్నారు

## పొన్నం మేనల్లుని వివాహ మహోత్సవానికి హాజరైన అగ్రనాయకులు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో వెలమ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగినటువంటి పెళ్లి వేడుకల్లో గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి మేనల్లుని వివాహానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి కాంగ్రెస్ నాయకులు తరలివచ్చారు, పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ విప్, షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారు, స్థానిక శాసనసభ్యులు రమణారెడ్డి , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, మరియు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

